అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 215. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ బుధవారం.14.05.2025 పేజీలు:4, వెల:రూ.1.00



## కొలిక్కిరాని ఫీజు!

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపు ప్రక్రియ ఇంకా కొలిక్కి రాలేదు. ఫీజుల ఖరారుకు సంబంధించి అధికారులు తర్జనభర్జన పడుతున్నట్టు తెలిసింది. వారి మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. అయితే ఇంజినీరింగ్ కాలేజీల ఫీజులను పెంచడంపై తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) కసరత్తు చేస్తున్నది. మంగళవారం హైదరాబాద్‌లో టీఏఎఫ్ఆర్సీ సమావేశం జరిగింది. ఇందులో టీఏఎఫ్ఆర్సీ చైర్మెన్ గోపాల్‌రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేనతోపాటు ఆర్థిక శాఖ అధికారి, ఇతర సభ్యులు హాజరయ్యారు. ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్రస్తుతం అమల్లో ఉన్న ఫీజులు 2024-25 విద్యాసంవత్సరంతో ముగిశాయి. 2025-26, 2026-27, 2027-28 విద్యాసంవత్సరాలకు సంబంధించి కొత్త ఫీజులు ఖరారు చేయాల్సి ఉంటుంది.

## ఉగ్రవాదం అంతు చూస్తాం

జలంధర్: అమృత్ తెలంగాణ:మన డ్రోన్లు, క్షిపణుల సత్తా చూసి పాకిస్తాన్ నిద్రలేని రాత్రులు గడిపిందని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యా నించారు. పాక్ సైన్యం, నౌకాదళం, డ్రోన్లు, క్షిపణులు మన సైనిక దళాల ముందు నిలవలేకపోయాయని ఆయన చెప్పారు. మన డ్రోన్లు, క్షిపణులు ఉగ్రవాద లక్ష్యాలను ఛేదిస్తుంటే శత్రువులకు భారత్ మాతా కీ జై అని వినిపించిందని అన్నారు. పాకిస్తాన్‌లోని ఏ ప్రదేశం కూడా ఇక ఉగ్రవాదులకు ఎంత మాత్రం సురక్షితం కాదని స్పష్టం చేశారు. 'ఉగ్రవాదులను వారి ఇళ్ల లోనే హతమార్చగలం. వారు బతికి బట్టకట్టేందుకు ఎలాంటి అవకాశం ఇవ్వం' అని అన్నారు. మోడీ మంగళ వారం ఉదయం ఆదంపూర్ వైమా నిక స్థావరాన్ని సందర్శించారు. త్రివిధ దళాలు, బీఎస్ఎఫ్ ప్రదర్శిం చిన ధైర్య సాహసాలను ప్రశంసిం చారు. తాను సోమవారం ఆవిష్క రించిన మూడు సూత్రాల సిద్ధాం తాన్ని పునరుద్ఘాటిస్తూ అణు బ్లాక్ మెయిలింగ్‌ను భారత్ సహించబోదని తేల్చి చెప్పారు.

# రాజీవ్ యువ వికాసం..శుభవార్త చెప్పిన డిప్యూటీ సీఎం




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం స్కీమ్ ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే.. సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ప్రచారం జరగడంతో యువతలో ఆందోళన నెలకొంది. గ్రామ యువతకు సిబిల్ స్కోర్ పై పెద్దగా అవగాహన ఉండదని.. స్కీమ్ గైడ్ లైన్స్?లో ఈ అంశాన్ని చేర్చొద్దని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాజీవ్ యువ వికాసం స్కీముపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క క్లారిటీ ఇచ్చారు.

సిబిల్ స్కోర్ తో రాజీవ్ వికాసం స్కీమ్?కు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా, ఇతర సంస్థలు సిబిల్ స్కోర్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఈ స్కీమ్‌కు సంబంధించి మండల స్థాయిలో ప్రాసెస్?ను ప్రారంభమైందని.. జూన్ రెండవ తేదీ కల్లా లబ్ధిదారులకు మంజూరు లెటర్లు అందజేస్తామన్నారు. నిరుద్యోగ యువత తలెత్తుకొని బతికెందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకొచ్చామని చెప్పారు.

మంగళవారం (మే 13) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం, టేకులపల్లి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భట్టి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం లాంటి స్కీమ్ భారత దేశంలోనే ఎక్కడ లేదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులు వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు స్వయం ఉపాధి అవకాశాన్ని ఎంచుకొని ఎదగడానికి రాజీవ్ యువ వికాసం స్కీమ్ ఒక వరం లాంటిదన్నారు. పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతిని, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని మండిపడ్డారు.

గత పది సంవత్సరాలు తెలంగాణ యువత నిరాశ నిస్పృహల్లో బతికిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 52,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. మిగిలిన ఉద్యోగాల భర్తీకి కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించామని గుర్తు చేశారు. ఇల్లందు నియోజకవర్గంలోని తులారం ప్రాజెక్ట్, బయ్యారం పెద్ద చెరువు మరమ్మత్తులతో పాటు ఇల్లందు ప్రాంతంలో సర్వే చేసి నివేదికను తయారుచేసి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు.

# వేసవి దృష్ట్యా వన్యప్రాణుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: వేసవి దృష్ట్యా వన్యప్రాణుల సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని అధికారులను రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో అడవుల్లో అగ్నిప్రమాదాల నివారణ, వన్యప్రాణి సంరక్షణ చర్యలపై ఉన్నతాధికారులతో కలిసి సీపీఎఫ్‌లు, డీఎఫ్ఓలతో మంత్రి సురేఖ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు ఏం పరికరాలు వాడుతున్నారని ఆరా తీశారు. ఒకేసారి పెద్ద అగ్ని ప్రమాదాలు జరిగితే వాటిని నివారించేందుకు అన్ని రకాల పరికరాలు అందుబాటులో ఉన్నాయా? అని తెలుసుకున్నారు. ఏ జిల్లాలో ఎక్కువ అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి? వాటి వల్ల వన్యప్రాణులు ఇబ్బందులు పడకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారు? అని అడిగారు. వేసవి దృష్ట్యా అడవుల్లో, జూ లలో వన్యప్రాణుల, ఇతర జంతవులకు తగిన తాగునీటి సదుపాయాల కల్పించారా? అని ప్రశ్నించారు. వేసవిలో జంతువుల కోసం 2,168 నీటి గుంతలు ఏర్పాటు చేసి ప్రతిరోజూ ట్యాంకర్ల ద్వారా నీటిని నింపుతున్నట్టు అధికారులు వివరించారు. నెహ్రూ, వరంగల్ జూ పార్కులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. వన్యప్రాణులకు నీటి సౌకర్యం, ఆహారం విషయంలో అశ్రద్ధ వహించద్దని ఆదేశించారు. ప్రత్యేకంగా నీటి లభ్యత ఉన్న ఆహార పదార్థాలు, పండ్లను(దోసకాయ, పుచ్చకాయ వంటి) వాటికి ఆహారంగా అందజేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పీసీసీఎఫ్(హెఓఎఫ్ఎఫ్) డాక్టర్.సువర్ణ, పీసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) ఈలు సింగ్ మేరు, పీసీసీఎఫ్( స్కీమ్స్) జవహర్, వైల్డ్ లైఫ్ ఓఎస్డీ శంకరన్, నెహ్రూ జూ పార్క్ డైరెక్టర్ సునీల్ హీరామత్ తదితరులు పాల్గొన్నారు.

# అందాల రాశుల చుట్టూ తిరుగుతూ ధాన్యం రాసులు పట్టని ప్రభుత్వం




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కొనుగోలు కేంద్రాల్లో కుప్పలుగా పోసి ఉన్న ధాన్యం రాసులను వదిలేసి సర్కారు అందాల రాశుల చుట్టూ తిరుగుతున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సన్నవడ్లకు చెల్లించాల్సిన బోనస్ రూ.512 కోట్లు పెండింగ్‌లో ఉందనీ, నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రోజుల తరబడి కేంద్రాల్లో మూలుగుతోందని అయినా అవేమీ పట్టని సీఎం రేవంత్ రెడ్డి అందాల పోటీల్లో బిజీగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాసంగిలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొంటామనీ హామీ ఇచ్చిన సర్కారు 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు కూడా చేయలేదనీ, కొన్న వడ్లకు రూ.4 వేల కోట్ల బకాయి పెట్టిందని చెప్పారు. 48 గంటల్లో డబ్బులు చెల్లింపు ఒట్టి మాటేననీ, 10 రోజులైనా కొన్న పంటలకు డబ్బులు దిక్కులేవని చెప్పారు. యాసంగి పంటకు రూ.512 కోట్లు చెల్లించాల్సి ఉందని గుర్తుచేశారు. కోతలు అయిపోయినా యాసంగి సాయం ఇంకా అందించలేదన్నారు. పంట పెట్టుబడి, కొన్న ధాన్యాన్ని తరలించడం, ధాన్యం అమ్మక రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గన్నీ బ్యాగులు సమకూర్చడం, ధాన్యాన్ని లారీల్లోకి ఎక్కించడం, కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించడం, బోనస్ అందించడంలో సర్కారు ఘోరంగా విఫలమైందని విమర్శించారు.

రూ.4 వేల కోట్లు ఎప్పుడు చెల్లిస్తారు?

కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి బకాయిపడ్డ రూ.4 వేల కోట్లను ఎప్పటిలోగా చెల్లిస్తారని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పిన దాని ప్రకారమే, బకాయిలున్నాయని తెలిపారు. సన్న వడ్లకు రూ.767 కోట్లలో ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని పేర్కొన్నారు. చనిపోయిన రైతులకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

అవి ప్రభుత్వ హత్యలే

తరుగు తీయబోమని మాటిచ్చిన సర్కారు ఆ మాట నిలబెట్టుకోలేదని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో జెట్టి రాజు అనే రైతు క్వింటాల్‌కు 10 కిలోల తరుగు తీస్తున్నారని ఆవేదనతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ఆన్‌లైన్ ట్రక్ షీట్ విధానం అమలు చేయడం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేక ఎండలో రోజుల తరబడి వేచి చూసి రైతులు పిట్టల్లా రాలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మే 13న మహబూబాబాద్ జిల్లా పోచంపల్లిలో గుగులోతు కిషన్, ఏప్రిల్ 15న జగిత్యాల జిల్లా కథలాపూర్‌లో జలపతి రెడ్డి, ఏప్రిల్ 21న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు చెర్లపాలెంలో హనుమండ్ల ప్రేమలత, ఏప్రిల్ 22న నెల్లికుదురు మండలం మదనతుర్తిలో బిర్రు వెంకన్న, ఏప్రిల్ 26న సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరులో చింతకింది హనుమయ్య మరణించారని తెలిపారు. ఈ మరణాలన్నీ ప్రభుత్వ హత్యలేననీ, కేవలం కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగినవేనని మండిపడ్డారు. ఫిబ్రవరి నెలలో కట్టాల్సిన రైతు బీమా ప్రీమియం చెల్లించకపోవడం వల్ల చనిపోయిన రైతులకు రైతుబీమా అందడం లేదని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తుందని హెచ్చరించారు.

# టీ కప్పులో తుపాను..?

చర్చనీయాంశమైన హరీశ్‌రావు వ్యాఖ్యలు
కేసీఆర్, కేటీఆర్‌తో గ్యాప్ అంటూ వార్తలు
అదేమీ లేదంటూ కొట్టిపారేసిన ట్రబుల్ షూటర్
వరంగల్ సభకు అంటీముట్టనట్టుగా ఉన్న వైనం
ఆ తర్వాత సిద్దిపేటకే పరిమితం
తాజాగా పార్టీ నిర్ణయమే ఫైనల్ అంటూ స్పష్టీకరణ
కేటీఆర్‌కు బాధ్యతలు అప్పగిస్తే స్వాగతిస్తానంటూ వెల్లడి




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: వరంగల్‌లో ఏప్రిల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ చూసిన వారెవరికైనా ఓ విషయం ఇట్టే అర్థమై ఉంటుంది. ఆ సభ సన్నాహక సమావేశాల్లోగానీ, నిర్వహణ, ఏర్పాట్ల లోగానీ ఆ పార్టీ ట్రబుల్ షూటర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రమేయం లేకపోవటమే. పార్టీ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకూ ప్రతీ సందర్భంలోనూ, ప్రతీ వేదికమీదా కనబడిన ఆయన మొన్నటి సభకు సంబంధించిన కార్య కలాపాలకు దూరంగా ఉండటం తీవ్ర చర్చ నీయాంశమైంది. దీంతో ఆయన అనుయా యులు, అభిమానులు తీవ్ర నైరాశ్యానికి గుర య్యారు. రజతోత్సవ సభను ఘట్‌కేసర్, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో నిర్వహించాలంటూ తొలుత హరీశ్ సూచించారు. కానీ అందుకు భిన్నంగా వరంగల్‌లో ఆ సభను నిర్వహించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. దాంతోపాటు సభ నిర్వహణ బాధ్యతలను హరీశ్‌కు కాకుండా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అప్పగించారు. నిధుల సమీకరణ, పనుల పర్యవేక్షణ బాధ్యతలను వరంగల్ జిల్లాకు చెందిన నేతలకు గులాబీ బాస్ కట్టబెట్టారు. దీంతో కినుక వహించిన హరీశ్ ఆ సభకు సంబంధించి హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశాలు, సమీక్షలకు దూరంగా ఉన్నారు. 'మనకు పని అప్పగించనప్పుడు మనమెందుకు జోక్యం చేసుకోవాల్లే' అనే పద్ధతుల్లో ఆయన వ్యవహరించారు. ఈ క్రమంలో ఎక్కువ రోజులు సిద్దిపేట నియోజకవర్గానికే పరిమిత మయ్యారు. మధ్యలో రెండూ మూడు రోజులు తిరుపతి వెళ్లి, దైవదర్శనం చేసుకుని వచ్చారు. ఈ క్రమంలో గులాబీ బాస్‌కు, ట్రబుల్ షూటర్‌కు గ్యాప్ పెరుగుతోందనే వార్తలు చక్కర్లు కొట్టాయి. మరోవైపు భవిష్యత్తులో ప్రస్తుత వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే.. పూర్తి స్థాయిలో ప్రెసిడెంట్ పగ్గాలు చేపట్టే అవకాశాలున్నాయనే ఊహాగానాలు వెల్లువెత్తాయి. దీంతో బీఆర్ఎస్‌లో అధిష్టానానికి, హరీశ్‌కు ఏమాత్రం పొసగటం లేదంటూ రాజకీయ విశ్లేషకులు ఒక అంచనాకొచ్చారు. ఈ నేపథ్యంలో 'టీ' కప్పులో తుపాను మొదలైందంటూ సామాజిక మాధ్యమాల్లో సైతం విశ్లేషణలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో గులాబీ దళపతి నుంచి ఆదేశాలు అందాయో లేక తుపాను చల్లారిందో తెలియదు గానీ మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో హరీశ్‌రావు 'నేను పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశాలను పాటించే క్రమశిక్షణగల కార్యకర్తను. పార్టీ నిర్ణయాలను, కేసీఆర్ నిర్ణయాలను శిరసావహిస్తాను తప్పితే, వాటిని జవదాటను' అంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ తర్వాత పార్టీ బాధ్యతలను కేటీఆర్‌కు అప్పగిస్తే స్వాగతిస్తా, సహకరిస్తానని ఆయన స్పష్టం చేశారు. తనపై సామాజిక మాధ్యమాల్లో కొనసాగుతున్న దుష్ప్రచారాన్ని ఎప్పటికప్పుడు ఖండిస్తున్నానని హరీశ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. దీనిపై తమ పార్టీ నేతలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు కూడా చేశారని వివరించారు. మొత్తం మీద 'టీ' కప్పులో తుపాను చల్లారినట్టేనా? లేదా? అనేది వేచి చూడాలి.

# నేడు, రేపు పలు జిల్లాల్లో వడగండ్ల వానలు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో వచ్చే ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయనీ, బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో వడగండ్లతో కూడిన వాన పడే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న హెచ్చరించారు. బుధవారం నాడు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో గంటకు 50 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురుగాలులతో పాటు వడగండ్ల వర్షం కురిసే అవకాశమున్న నేపథ్యంలో వాతావరణ శాఖ ఆ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేశారు. యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కా జిగిరి, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసే సూచనలున్న నేపథ్యంలో ఆ జిల్లాలకు కూడా ఆరెంజ్ హెచ్చరిక జారీ చేశారు. మిగతా జిల్లాలకు ఎల్లో హెచ్చరిక విడుదల చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వచ్చే 48 గంటల పాటు సాయంత్రం, రాత్రి వేళల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం పడే సూచనలు బలంగా ఉన్నాయి. మంగళవారం ఉదయం 8:30 నుంచి రాత్రి 10 గంటల వరకు రాష్ట్రంలో 30కిపైగా ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో అత్యధికంగా 2.15 సెంటీమీటర్ల వాన పడింది. మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, హన్మ కొండ, జనగాం, వరంగల్, రాజన్నసిరిసిల్ల, ఖమ్మం, సిద్దిపేట, కరీంనగర్, కామారెడ్డి, నారాయణపేట, మెదక్, వికారాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, తదితర జిల్లాల్లో వర్షం కురిసింది.

చురుగ్గా నైరుతి రుతుపవనాలు

అన్ని పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కొనసాగుతున్నాయి. మంగళవారం నాడు దక్షిణ బంగాళాఖాతం, ఉత్తర అండమాన్ సముద్రం, నికోబార్ దీవుల్లోకి ప్రవేశిం చాయి. రాబోయే నాలుగు రోజుల పాటు నైరుతి రుతుపవనాలు మరింత పురోగమించి దక్షిణ అరేబియా సముద్రం, మాల్దీవులు, దక్షిణ బంగాళా ఖాతంలోని మరిన్ని ప్రాంతాలకు, అండమాన్ నికోబార్ దీవులకు పూర్తిగా విస్తరించే అవకాశముంది.

# 31 వరకు ఎల్ఆర్ఎస్ గడువు పొడిగింపు

హైదరాబాద్‌బ్యూరో :అమృత్ తెలంగాణ: లే అవుట్ రెగ్యులైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) 25 శాతం రిబేట్, ఫీజు చెల్లింపు గడువును మే 31 వతేదీ వరకు పొడిగిస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎమ్ దానకిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ గడువు మే 3వ తేదీతో ముగిసిన విషయం తెలిసిందే. ఈ స్కీం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆశించిన మేర నిధులు సమకూరలేదు. దీనితో ఇప్పటికే పలుమార్లు గడువు పొడిగించారు. తాజాగా మే 3 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పురపాలక సంఘాలతో డీటీసీపీ లే అవుట్లకు కూడా 25 శాతం రిబేటు వర్తింస్తుందని పేర్కొన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో వన్‌టైం సెటిల్‌మెంటును ప్రభుత్వం ప్రకటించింది. దానికి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. దీనితో ఫీజులో 25 శాతం రాయితీ ఇస్తూ, మార్చి 31వరకు గడువు విధించారు. ఆ తర్వాత దాన్ని ఏప్రిల్ 30 వరకు, మరోసారి మే 3వ తేదీ వరకు గడువును పొడిగించారు. తాజాగా మే 31వరకు మరోసారి గడువు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తడం, ప్రజల నుంచి స్పందన లేకపోవడంతో రాయితీ గడువును మళ్లీ మళ్లీ పొడిగిస్తున్నట్టు సమాచారం.

# సీఎంతో సమాచార కమిషనర్లు భేటీ

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కొత్త నియమితులైన సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, బొరెడ్డి అయోధ్యరెడ్డి, దేశాల భూపాల్, మొహిసినా పర్వీన్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో వారు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిశారు.

## దుర్గా మాత దర్శించుకున్న శాసనసభ్యులు పాయల్ శంకర్



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ లోని దుర్గా నగర్ లోని నవ దుర్గామాత శక్తిపీఠం బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయల శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా కలశాలతో శోభాయాత్ర నిర్వహించారు. అమ్మవారి దయ వల్ల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే వేడుకున్నారు. ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ పూజారి కిషన్ మహారాజ్ ను అభినందించారు

## నవదుర్గమాత శక్తిపీఠం ఏర్పడటం మన అదృష్టం. మాజీ మంత్రి జోగు రామన్న..



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : నవ దుర్గా మాత వెలసిన రోజుని ప్రతిష్టించుకుంటూ బ్రహ్మోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని మాజీ మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. మంగళవారం దుర్గా నగర్ లో దుర్గామాత ఆలయంలో నవశక్తి పీఠాన్ని ఊరేగిస్తూ అమ్మవారి కొలువుదీరిన సందర్భంగా భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అమ్మవారిని వేడుకల్లో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు.. వర్షాలు సమృద్ధిగా కురుస్తూ పాడి పంటలు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో జిల్లా యంత్రాంగం సుభిక్షంగా ఉండాలని కోరారు.. ఆలయ అభివృద్ధికి కిషన్ మహారాజ్ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. దిన దిన అభివృద్ధి చెందుతూ ఆదిలాబాద్ లో సైతం ఇంత పెద్ద ఎత్తున అమ్మవారి ఉత్సవాలు జరుపుకోవడం నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారి దర్శనానికి తండోప తండలిగా భక్తులు రావడం జరుగుతుందన్నారు.. ఇలాంటి శక్తిపీఠ అభివృద్ధికి మరింతగా పాటుపడాలని జోగు రామన్న సూచించారు...

## మే మాసంలోనే జొన్నలు పూర్తిగా కొనుగోలు చేయాలి : ఎమ్మెల్యే పాయల్ శంకర్



జొన్నలను పరిశీలిస్తున్న శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : జూన్ మాసంలో వ్యవసాయ పనులు మొదలుకానున్న నేపథ్యంలో రైతులు పండించిన జొన్న పంటను మే మాసం లోపే పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అధికారులకు సూచించారు. సాత్నాల మండల కేంద్రంలోని జోన్నల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే పరిశీలించారు ఈ సందర్భంగా స్థానిక రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. జొన్నల కొనుగోలుపై అసెంబ్లీలో మాట్లాడంతో పాటు వ్యవసాయ శాఖ మంత్రి కి విన్నవించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ జిల్లాలో రైతులు పండించిన జొన్నలను కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 30 నుండి 35 వేల క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందని, అకాల వర్షాల నేపద్యంలో త్వరితగతిన కొనుగోలను పూర్తి చేయాలని కోరారు. త్వరలో కలెక్టర్, మార్కెట్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలను పెంచేందుకు కృషి చేస్తానని అన్నారు. మహారాష్ట్ర నుండి తెచ్చిన జొన్నలను కొందరి రైతుల పేరిట అమ్ముతున్నారనే సమాచారం అందిందని,

ఇలా చేస్తే మన రైతులే నష్టపోతారని తెలిపారు. ఇప్పటికే పలు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామని అన్నారు. రైతులు తమ గ్రామానికి ఇచ్చిన తేదీల ప్రకారం, ప్రభుత్వ నిబంధనల మేరకు జొన్న పంటను తీసుకువచ్చి విక్రయించుకోవాలని సూచించారు.. నాయకులు సుభాష్ అశోక్ రెడ్డి సంతోష్ సన్నీ శివ తదితరులున్నారు

## రెసిడెన్షియల్ ఇంటర్మీడియట్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా జిల్లాలోని ఇంటర్మీడియట్ రెసిడెన్షియల్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్ ఆఫ్ అప్రిసియేషన్ ప్రధానం చేశారు. వివిధ మేనేజ్మెంట్లలో మహాత్మ జ్యోతిబాపూలే సాంఘిక సంక్షేమ గిరిజన సంక్షేమ మైనారిటీ సంక్షేమ కళాశాలలో ఎంపీసీ బైపిసిలలో జిల్లా స్థాయిలో నిలిచిన 11 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ అందించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డిఐఈఓ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నార

## బేల సబ్ మార్కెట్ యార్డు జొన్నల కోనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా





అమృత్ తెలంగాణ బేల న్యూస్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మార్కెట్ యార్డులోని జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ రైతులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు, జొన్నలకొనుగోలు ప్రక్రియ ఈ నెల చివరి నాటికి , జూన్ మొదటి వారంలో తప్పనిసరిగా పూర్తి చేయాలనీ, ఆన్నారు. హమాలీల కొరత, లారీల కొరత, , తదితర సమస్యల పై ఆరా తీసి వెంటనే సమస్యలను పరిష్కరించాలని , రేపటి లోగా హమాలీలు కేంద్రానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు జిల్లాలో 16 కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంకా అదనంగా రెండు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది జొన్న పంట అధికంగా వేయడం జరిగిందనీ, సుమారుగా 7, 8 లక్షలు పండించడం జరిగిందనీ ఆన్నారు. హమాలి చార్జెస్, స్టిచింగ్ చార్జెస్ నిబంధనల ప్రకారం తీసుకోవాలని, అధికంగా తీసుకుంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

వేరే రాష్ట్రం నుండి మన జిల్లాకు జొన్నలు రాకూడదు, మన జిల్లా రైతులకు మాత్రమే జొన్న కోనుగోలు చేయాలి. దళారులు ఎవరైనా వేరే రాష్ట్రం నుండి జొన్నలు తీసుకునివస్తే వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, DCO మోహన్ నాయక్, సంభందిత అధికారులు, రైతులు, తదితరులు ఉన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

## అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన దళిత నేత విట్టల్ కాంబ్లే, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ లను వెంటనే విడుదల చేయాలి. దళిత సంఘాల ఐక్యవేదిక నిర్మల్ జిల్లా.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న దళిత సంఘం నాయకులు

అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గం న్యూస్ : నిర్మల్ జిల్లాలోని ముధోల్ మండలంలో గల రాళ్ల బోరిగం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ ల ఆధ్వర్యంలో సోమవారం రోజు బుద్ధ పూర్ణిమ సందర్భం గా బోరిగం గ్రామంలో గల ప్రభుత్వ భూమిలో బుద్ధ విగ్రహాన్ని ప్రతిష్టాపన చేశారు పంచశీల నీలి జెండాలను ఎగురవేశారు ఘనంగా బుద్ధ పూర్ణిమ బుద్ధ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరము అక్కడ వచ్చిన దళిత ప్రజలు భోజనం చేస్తున్న సమయంలో రాళ్ల బోరిగం గ్రామ వీడిసి సభ్యులు అగ్రవర్ణాలు బీసీ సంఘాల నాయకులు ముకుమ్మడిగా 500 మంది జనాలను పోగుచేసుకుని కార్యక్రమము జరుగుతున్న స్థలము వద్దకు వచ్చి అందరూ ఒకేసారి ముకుమ్మడిగా రాళ్లతో కొడుతూ బూతు మాటలు తిడుతూ నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేశారు అక్కడ ప్రతిష్టించినటువంటి ప్రపంచ శాంతి మూర్తి గౌతమ బుద్ధుడి విగ్రహాన్ని తొలగించారు ఇరువర్గాలకు గొడవ జరిగింది ఆ సందర్భం గా సంఘటన స్థలానికి జిల్లా ఎస్పీ, బైంసా ఏ ఎస్ పి, సిఐ ఎస్ఐ లు చేరుకొని ఇరు వర్గాలపై లాఠీ చార్జి చేసి చదరగొట్టి అంబెడ్కర్ సంఘ నాయకుడు విట్టల్ కాంబ్లే ను, మాజీ సర్పంచ్ లక్ష్మన్ ను అరెస్టు చేసి రిమాండ్ పంపడం జరిగింది ఆ సంఘటనకు నిరాశనగ నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో సంఘ భవనంలో దళిత సంఘాల ఐక్యవేదిక సమావేశం ఏర్పాటు చేసి అక్కడ జరిగిన సంఘటన వివరిస్తూ పలువురు దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ అక్కడ రాళ్ల బోరిగాం గ్రామంలో గత సంవత్సర క్రితం రాళ్ల బోరిగం గ్రామ విడీసీ సభ్యులు అగ్రవర్ణాలు హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్టించారు అప్పుడు ఎవ్వరూ అడ్డుకోలేరు ఇప్పుడు గౌతమ బుద్ధుడి విగ్రహాన్ని ఎందుకు అడ్డుకున్నారు అని ఆవేదనను వ్యక్తపరిచారు తొలగించిన గౌతమ బుద్ధుడి విగ్రహాన్ని యధావిధిగా బుద్ధ విగ్రహం ప్రతిష్టించిన అదే స్థలంలో తిరిగి ప్రతిష్టించాలని కోరారు లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం,

భారతీయ బౌద్ధ మహాసభ, దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు వెలుమల ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్ కుమార్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు కొంతం మురళీధర్, మాల మహానాడు నాయకులు రోడ్డ గంగన్న, కొంతం అడెల్లు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్ సూర్యకాంత్ కాంబ్లే, దళిత నాయకులు ఎలుమల రంజిత్, కొంతం వసంత్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఆదిలాబాద్ ఆధ్వర్యంలో మండలంలోని సిరిసన్న గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి



హాజరైన రైతులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఆదిలాబాద్ ఆధ్వర్యంలో మండలంలోని సిరిసన్న గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి పాల్గొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ప్రవీణ్ కుమార్, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీధర్ చౌహన్, కె.వికె శాస్త్రవేత్తలు డాక్టర్ కే రాజశేఖర్ డాక్టర్ డి మోహన్ దాస్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ రైతులనుద్దేశించి వ్యవసాయం లో ఎరువులను మోతాదుకు మించి వాడకూడదని, రసాయన పురుగు మందులను తెగుళ్ల మందులను విచక్షణ రహితంగా వాడకూడదని, నేటిని ఆదా చేసుకోవాలని, పంట వైవిధ్యాన్ని పాటించాలని, నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలని విత్తన రసీదులను భద్రపరచుకోవాలని, ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయి తేజ, మండల ఉద్యానవన అధికారి , అలేఖ్య, మండల పశు సంవర్ధక అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, మండల ఎంపీడీవో , , సంబదిత వ్యవసాయ విస్తరణ అధికారులు, మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ అభ్యుదయ రైతులు, తదితరులు పాల్గొన్నారు

## బోరిగాంలో భద్రతపై భరోసా



ముధోల్: అమృత్ తెలంగాణ: ముధోల్ మండలంలోని బోరిగాం గ్రామంలో సోమవారం జరిగిన ఘటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు ముధోల్ సిఐ మల్లేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం పోలిసులు గ్రామప్రజలకు భద్రత పై భరోసా నింపడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. గ్రామంలో ఆయా వీధుల గుండా బారీ సంఖ్యలో పోలిసులు ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ప్రజలకు శాంతిభద్రతల పరిరక్షణ కు తాము ఉన్నామని పోలిసులు ఫ్లాగ్ మార్చ్ ద్వారా తేలియజేశారు. ఈకార్యక్రమంలో ముధోల్ ఎస్ఐ సంజీవ్, ఆయా మండలాల ఎస్సైలు, పోలిసులు, శివంగి టీం పోలిసులు పాల్గొన్నారు.

# భోరజ్ మండలం డొల్లారా గ్రామం లో భూ భారతి రెవెన్యు సదస్సులో భాగంగా డొ ల్లారా గ్రామాన్ని సందర్శించి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి వచ్చిన 17 దరఖాస్తులను దరఖాస్తులను పరిశీలించారు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి


సమావేశం హాజరైన ప్రజలు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూ భారతి చట్టం కింద రైతులు, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన జరిపిన మీదట, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయాలని కలెక్టర్ రెవెన్యూ బృందాలను ఆదేశించారు. భూ భారతి పైలెట్ ప్రాతిపాదికన అదిలాబాద్ జిల్లా లోని భోరజ్ మండలంలోని 28 గ్రామాల్లో ఈ నెల 16 వ తేదీ వరకు నిర్వహిస్తున్న రైతు సదస్సుల సందర్భంగా వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాల్సి ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా బోరజ్ మండలం లోని డొల్లారా గ్రామాన్ని సందర్శించి వచ్చిన దరఖాస్తులను దరఖాస్తు దారులతో మాట్లాడుతూ సమస్యల తీరుపై అడిగి తెలుసుకొని , పరిశీలించి రెవెన్యు అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా డెస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులో వివరాలను సమగ్రంగా పరిశీలన చేసుకోవాలని, అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అనుగుణంగా విచారణ జరపాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగిందనీ, ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా, విచారణ ప్రక్రియను పూర్తి నిబద్ధత, నిజాయితీగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వేణుగోపాల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ముధోల్ లో డిగ్రీ కళాశాల పోస్టర్లు విడుదల..



ముధోల్: అమృత్ తెలంగాణ: నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో మంగళవారం రోజు ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కళాశాల పోస్టర్లు, స్టిక్కర్లను, బ్యానర్ లను బిడిసి నాయకులు , అధ్యాపకులు, నాయకులు విడుదల చేశారు. ముధోల్ గత సంవత్సరం ప్రారంభం అయిన డిగ్రి కళాశాలలో ఈసంవత్సరం లో అడ్మిషన్లు మరింత పెంచేందుకు కళాశాల ప్రిన్సిపల్ బుచ్చయ్య ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు ముధోల్ బి డి సి సహకారాన్ని కోరారు. ఇంటర్ పూర్తి అయిన విధ్యార్థులు డిగ్రీ కోరకు తమ అడ్మిషన్లు కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరడానికి అవకాశం ఉ ందని కళాశాల అధ్యాపకులు తెలిపారు. మే3వ తేదీ నుంచి ప్రారంభమైన అడ్మిషన్లు జూన్ 19 వరకు అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. మూడు విడతల్లో ఆసక్తిగల విద్యార్థులు డిగ్రీ కళాశాలలో చేరవచ్చని వారు కోరారు. డిగ్రీ కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ఇంటర్ పూర్తయిన విద్యార్థులు ఈ అవకాశం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముధోల్ బిడిసి అధ్యక్షుడు విఠల్, కార్యదర్శి దశరథ్, ఉపాధ్యక్షుడు నగేష్,కోశాధికారి జిదంవార్ వెంకటేష్, రిటైర్ ఉ పాధ్యాయులు ధర్మపురి సుదర్శన్,సాయాన్న, నాయకులు కోరి పోతన్న,పతంకి కిషన్,అజీజ్,దిగంబర్, గ్రామ సభ్యులు, అధ్యాపకులు, యువకులు, పాల్గొన్నారు.

# 30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి..



జన్నారం: అమృత్ తెలంగాణ: జన్నారం మండల కేంద్రంలో 30 పడకల ఆస్పత్రిని, జన్నారం మండలం ద్వారా భారీ వాహనాల రాకపోకలకు అనుమతించి ఇక్కడ ప్రజల సమస్యలు పరిష్కరించాలని గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)కు మండల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అభివృద్ధి కమిటీ కన్వీనర్ శ్రీరాముల కొండయ్య కోకన్వీనర్లు కోడూరి చంద్రయ్య, కడార్ల నర్సయ్య ఆంద్ర పురుషోత్తం, దాసరి శ్రీనివాస్, ఐలవేణి రవి, గుడ్ల రాజన్న షేక్ రియాసత్ అలీ, వర్తక సంఘం అధ్యక్షులు వజ్జల వామన్ ఆధ్వర్యంలో ఈ వినతిపత్రం అందించారు. ఈ సదన్భంగా వారు మాట్లాడుతూ.. 30 పడకల ఆస్పత్రి ఆవశ్యకతను మంత్రికి వివరించడం జరిగిందన్నారు. అంతేకాకుండా భారీ వాహనాలను గత కొంత కాలం నుంచి నిలిపివేయడం వలన ఈ ప్రాంతంలో వ్యాపారాలన్నీ చాలా దెబ్బతిని, వ్యాపారస్తులు తీవ్ర ఆందోళనలో ఉన్నందున వీటికి వెంటనే అనుమతి ఇవ్వాలని కోరారు.

అలాగే లక్షకు పైగా జనాభా కలిగి నాలుగు మండల కేంద్రాలకి కేంద్రంగా ఉన్నటువంటి జన్నారం పట్టణంలో తక్షణమే కమ్యూనిటీ హాస్పిటల్ 30 పడకలతో ఏర్పాటు చేయాలని మంత్రి కి విన్నవించడం జరిగింది. దీనిపైన స్పందించిన మంత్రి అటవీశాఖ అధికారులతో త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటు చేసి ఈ సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే హాస్పిటల్ ఏర్పాటు చేయడంలో కూడా తగువిధంగా చర్య తీసుకుంటానని హామీ ఇచ్చారని తెలిపారు.

# ఆదివాసీ సంస్కృతి,సాంప్రదాయాలను దెబ్బతీస్తే ఊరుకునేది లేదు..



జన్నారం : అమృత్ తెలంగాణ: ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జ్ సీతక్క అన్నారు. మండల కేంద్రంలోని హరిత రిసార్ట్లో గత మూడు రోజులుగా ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీలకు శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయి. మంగళవారం చివరి రోజు శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ..కులం మతం పేరుతో బిజెపి, ఆర్ఎస్ఎస్ రాజకీయాలు చేస్తుందని, ఆదివాసీలను ఎప్పుడు కూడా పట్టించుకోలేదని విమర్శించారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ఆదివాసీలకు పెద్దపీట వేసిందని అన్నారు. అదాని, అంబానీల సంపదను పెంచడానికి కోసం బిజెపి ప్రభుత్వం మైనింగ్ ల పేరిట అడవులను కట్టబెడుతుందని ఆదివాసీల అభివృద్ధికి ఏ మాత్రం కూడా కృషి చేయలేదని అన్నారు. బిజెపి ఆర్ఎస్ఎస్ లు కులం మతాన్ని నమ్ముతారని ఆదివాసీలు మాత్రం అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని నమ్ముతారని, అందుకు నిదర్శనమే ఈ రోజు నేను మంత్రిగా మీ ముందున్నాని అన్నారు. పేద ఇంటిలో పుట్టిన నేను మూడు సార్లు ఎమ్మెల్యేగా ,ఒకసారి మంత్రిగా అవకాశం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. ఆదివాసీల అణిచివేతకు బిజెపి ప్రభుత్వం పనిచేస్తుండగా, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆదివాసీలను అన్ని రంగాలలో తీర్చిదిద్దడానికి కృషి చేస్తుందని, ఆదివాసీలను అన్ని రంగాలలో తీర్చి దిద్దాడానికి ఇప్పటివరకు ఇలాంటి శిక్షణ తరగతులు ఎక్కడ కూడా ఏ ప్రభుత్వం కూడా నిర్వహించలేదని కేవలం ఒక కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే నిర్వహించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఎస్సీ, ఎస్టీ జాతీయ కన్వీనర్ కొప్పు రాజు, ట్రై కార్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర జీసీసీ చైర్మన్ కోట్నాక తిరుపతి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్, ఆదిలాబాద్ నియోజకవర్గ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి,మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి,శ్యామ్ నాయక్, ఏఐసీసీ జాతీయ కన్వీనర్ రాహుల్ బాల్, ప్రోగ్రాం ఇన్చార్జి రానాప్రతాప్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజఫర్ అలీఖాన్,మేకల మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ పార్టీ సీనియర్ నేతలు జి.మోహన్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, ఎం.రాజశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్ రమేష్ ఇందయ్యా అజ్మీర నందునాయక్, దాముఖ కరుణాకర్ పాల్గొన్నారు..

# ప్రశాంతంగా టిజీ పాలీసెట్ ప్రవేశ పరీక్ష..



సిరిసిల్ల: అమృత్ తెలంగాణ: సిరిసిల్ల జిల్లాలో పాలిసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తంగళ్ళపల్లి, గీతా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న టి.జి.పాలిసెట్ - 2025 ఎంట్రెన్స్ ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల తరగతి గదులన్నింటిని తిరిగి పరీక్ష విధానాన్ని తనిఖీ చేశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సీ.సీ.టి.వి. కెమెరాలు పనితీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాలిసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా ప్రశాంతంగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తంగళ్ళపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను త్వరగా పూర్తి చేయాలని ప్రిన్సిపల్ శంకర్ నారాయణ ఆదేశించినారు. అదే విధంగా పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరునకు మోటర్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ కోరగా పంచాయతీ సెక్రటరీకి ప్రతిపాదనలు సమర్పించవలసిందిగా ప్రిన్సిపల్ కు తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట (ప్రిన్సిపాల్) చీఫ్ సూపర్డెంట్లు శంకర్ నారాయణ, శారద, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# అర్హులు మాత్రమే రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు సమర్పించాలి



రాయికల్ :అమృత్ తెలంగాణ: ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామాల్లో 1.5లక్షలు, పట్టణాల్లో 2 లక్షలలోపు ఆదాయం ఉన్నవారు మాత్రమే రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని తాహశీల్దార్ అబ్దుల్ ఖయ్యూం కోరారు. పట్టణంలోని తాహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని మీసేవ నిర్వాహకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయ పన్ను చెల్లింపు దారులు, సొంత కారు ఉన్నవారు, 3.5 ఎకరాల మాగాణి, 7.5 ఎకరాల కంటే ఎక్కువ మెట్ట భూమి ఉన్నవారు రేషన్ కార్డు పొందడానికి అనర్హులని, అటువంటి వారు దరఖాస్తులు చేసుకోవద్దని సూచించారు.

మీసేవ నిర్వాహకులు ఆహార భద్రత దరఖాస్తు తో పాటుగా దరఖాస్తుదారుని ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, భూ ధ్రువీకరణ పత్రాలు జత చేసి కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తాహశీల్దార్ గణేష్, ఆర్.ఐ లు పద్మయ్య, దేవదాస్, కంప్యూటర్ ఆపరేటర్ రాజేందర్ మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

# సన్న వడ్లను తూకం వేయాలి..



తంగళ్ళపల్లి: అమృత్ తెలంగాణ: వడ్ల కొనుగోలు కేంద్రంలో నెల రోజులుగా ధాన్యం రాశులు కుప్పలుగా పేరుకపోతున్నాయని వెంటనే సన్న వడ్లను తూకం వేయాలని రైతు సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని జిల్లెల్లలో రైతులు పండించిన పంట గత నెల రోజులుగా వడ్ల కొనుగోలు కేంద్రంలో సన్న వడ్లను కొనుగోలు చేయడం లేదంటూ మంగళవారం రైతులు సిరిసిల్ల సిద్దిపేట రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను ఐకెపి కొనుగోలు కేంద్రంలో సన్నబడ్లను కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో సన్న వడ్లను పండించాలని చెప్పడంతో చాలామంది రైతులు సన్నవడ్లను మాత్రమే పండించారని ఇప్పుడు ఈ సన్నవడ్లను ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే రైతులు ఎలా బ్రతికేది అన్నారు. ఇప్పటికే వడ్ల కొనుగోలు కేంద్రంలో తూకం వేసిన వడ్ల బస్తాలు ఇక్కడే నిల్వ చేశారన్నారు. చాలా రోజులుగా లారీలు రాక తూకం వేసిన వడ్లు కొనుగోలు కేంద్రంలోనే విలువ చేశారన్నారు. వడ్లను కొనుగోలు చేసి లారీలలో తరలించిన వడ్లకు ఇప్పటివరకు రైతుల ఖాతాలో ఏ ఒక్క రూపాయి కూడా జమ కాలేదని వాపోయారు. సన్న వడ్లను కొనుగోలు చేయరు. కొనుగోలు చేసిన వడ్లను రైస్ మిల్లులకు తరలించారు. బిల్లులకు తరలించిన వడ్లకు రైతులకు డబ్బులు ఇవ్వరు. ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు చొరవ తీసుకొని సన్న రకం వడ్లను కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన వడ్లను రైస్ మిల్లులకు తరలించాలని, తరలించిన వడ్లకు వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు అరగంటకు పైగా జరిగిన ఈ రాస్తారోకోలో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. పోలీసులు అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడి ధర్నాను విరమింపచేశారు.

# షరతులు లేకుండా రాజీవ్ వికాస్ అమలు చేయాలి



రామారెడ్డి : అమృత్ తెలంగాణ:షరతులు లేకుండా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలని మంగళవారం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పడగల శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాస్ పథకంలో రు 50 వేల నుండి రు 4 లక్షల వరకు సబ్సిడీపై అందజేసి యువతను ఆదుకుంటామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, పథకంలో కొర్రీలు పెట్టి యువతను ఇబ్బందులను పెడుతుందని, సిబిల్ స్కోర్ ఆధారంగా లోన్లు మంజూరు అవుతాయని ప్రభుత్వం ప్రకటించడం సిగ్గుచేటు అని అన్నారు. డ్వాక్రా మహిళలు, గ్రామీణ ప్రాంత యువతి యువకులు లోన్లు తీసుకొని, ఆర్థిక ఇబ్బందులతో సరైన సమయానికి కిస్తీలు కట్టని వారు, తిరిగి చెల్లించాలని వారికి సిబిల్ స్కోర్ పడిపోతుందని, వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం భేషరతుగా దరఖాస్తు చేసుకున్న ప్రతి యువతి యువకులకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహిపాల్, డాక్టర్ సుధాకర్, బాల్ దేవ్ అంజయ్య, నోముల లింగం, పూసల లింగం, సంపత్, కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భూమిని స్వాధీనం చేసుకోకపోవడంమే కారణమా ?



ముధోల్: అమృత్ తెలంగాణ:ముధోల్ మండలంలోని బోరిగాం గ్రామంలో సోమవారం ప్రభుత్వం భూమిలో బుద్ధ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఉద్రిక్తకు దారి తీసింది. అయితే ఈ ప్రభుత్వ భూమిపై వివాదం గ్రామంలోని ఇరు గ్రూపుల నుండి గత కొన్ని నెలలుగా వివాదం నెలకొంది. గతంలోని ఈ భూమి వివాదం రెవెన్యూ శాఖ వరకు చేరింది. తాసిల్దార్ ను మొదలుకొని ఆర్డీవో వరకు గ్రామంలోని ఇరు గ్రూపుల వారితో చర్చల వరకు వెళ్లారు . ప్రభుత్వ భూమిలో అనుమతి లేకుండా ఎలాంటి విగ్రహాలు ఏర్పాటు చేయరాదని రెవెన్యూ అధికారులు గతంలోని చెప్పి వదిలివేశారు. ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు తమ ఆధీనంలో తీసుకోకుండా ఖాళీగానే వదిలివేశారు. దీంతో గ్రామానికి చెందిన మరో గ్రూప్ సభ్యులు ప్రభుత్వ భూమిలో బుద్ధ విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమానికి పూనుకున్నారు. దీంతో గ్రామంలోని మరో గ్రూపు సభ్యులు అభ్యంతరం తెలిపటంతో రాళ్లతో దాడి చేసుకునేంతవరకు సమస్య వచ్చింది. నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల, భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కూమార్ రంగ ప్రవేశంతో పోలీసులు సమస్య తీవ్రతను అర్థం చేసుకొని చాకచక్యంగా వ్యవహరించి భారీ పోలీస్ బందోబస్తుతో సమస్యను సద్దుమణిగించారు . ప్రభుత్వ భూములను కాపాడే రెవెన్యూ శాఖ వారు తమ ఆధీనంలో తీసుకోవడంలో నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ సమస్య తలెత్తిందని పలువురు గ్రామస్తులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఒకపక్క ప్రభుత్వం ప్రభుత్వ భూములను పరిరక్షించాలని చెప్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధంగా పలుసంఘటనలు చోటు చేసుకోవడంపై విమర్శలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి.

# మే 20న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి..



కామారెడ్డి : అమృత్ తెలంగాణ: కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ముందు ఏఐటీయూసీ అనుబంధ సంఘం మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను మే 20వ తేదీన విజయవంతం చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సమ్మె వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్ దశరథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలరాజ్ లు మాట్లాడుతూ.. నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరుతూ.. ఈ 20 తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అన్ని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయన్నారు. కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనము 60 జీవో ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని, 18 జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని అనేకసార్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసిన కార్మిక చట్టాలను పట్టించుకోకుండా కాంట్రాక్ట్ విధానాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని కార్మికులకే పని ఇవ్వాలని కార్మికుల శ్రమదోపిడికి గురవుతున్నారని కార్మికుల యొక్క రోజువారి కొన్ని కారణాలవల్ల రానివారి డబ్బులు రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టర్ల వద్ద డబ్బులు కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లు మిగిలిపోతున్నాయన్నారు. ప్రభుత్వమే అవుట్ సోర్సింగ్ కార్మికులుగా లేదా థర్డ్ సెక్షన్ కార్మికులుగా కాంట్రాక్ట్ కార్మికులను గుర్తించి ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకుంటే కోట్లాది రూపాయలు కార్మికుల డబ్బులు మిగులుతాయని అన్నారు. ప్రభుత్వానికి మిగులుతూ కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు సుప్రీంకోర్టు జీవో ప్రకారం 26వేల రూపాయలు ఇవ్వాలని లేదా 65వ ప్రకారం 21000 ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాట తప్పి కేవలం రూ15 వేల 600 ఇవ్వడం జరుగుతుందని, ఎలాంటి జీవో లేకుండా రూ. 11000 కార్మికులకు రూ. 3000 పిఎఫ్ ఈఎస్ఐ పేరుతో అదనంగా రూ. 1000 కాంట్రాక్టర్లు కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము కార్మికులకు పని ఇచ్చి కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని, కార్మికుల కనీస ఎనిమిది గంటలు మాత్రమే పనిచేయించాలని, పని భారాన్ని తగ్గించాలన్నారు. కార్మికులకు కనీస జాతీయ సెలవులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాస్, జిల్లా కోశాధికారి ఎండి రఫీ, కామారెడ్డి ప్రభుత్వ పట్టణ అధ్యక్షులు సందీప్, ఆసుపత్రి కార్మికులు ఖై రత్ అలీ, భాస్కర్, రజిత, లక్ష్మి, జమున, నాగమణి, వాసవి తదితరులు పాల్గొన్నారు.

# దొంగల ముఠా నాయకుడి అరెస్ట్..



డిచ్‌పల్లి: అమృత్ తెలంగాణ: అంతర్ జిల్ల దొంగల ముఠా నాయకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయన నుండి సోత్తును స్వాదీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు డిచ్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కే మల్లేష్ వివరించారు. మంగళవారం ఇందల్ వాయి పోలీస్ స్టేషన్ లోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఎస్ హెచ్ ఓ జి సందీప్ తో కలిసి వివరాలను వెల్లడించారు. ఒకే కుటుంబం కి చెందిన 9 మంది A1) దాసరి మురళి క్రిష్ణ, A2:దాసరి నర్సయ్య,A3:గణేష్, A4:రాజేష్,A5:రావుల శివ, A6:సమ్మక్క, A7:భవాని, A8:రేణుక, A9:నాగయ్య అందరు కలిసి ఒక ముఠాగా ఏర్పడి సులబంగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో అందరు కలిసి ముఠాగా ఏర్పడి తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్, కామారెడ్డి, సిద్దిపేట్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో గత ఐదు నెలల నుండి వరుస దొంగతనాలు చేస్తూ, తప్పించుకుని తిరుగుతున్న9 మంది గల దొంగల ముఠాలో గలఇద్దరు సబ్యులను (A4:రాజేష్, A5:రావుల శివ)లను గతనెలలోపట్టుకొని కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. ప్రస్తుతం వారు జైల్లో ఉన్నారని చెప్పారు. డిచ్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కే మల్లేష్ పర్యవేక్షణలో రెండు స్పెషల్ టీమ్స్ లను ఏర్పాటు చేసి, దొంగల అచూకీ కోసం వేటకొనసాగించగా మంగళవారం ఇందల్ వాయి ఎస్ హెచ్ ఓ జి.సందీప్ పోలీస్ సిబ్బందితో కలిసి, చాక చక్యంగా వ్యవహరించి దొంగల ముఠాలోని ముఖ్య సభ్యుడు దాసరి మురళీకృష్ణను పట్టుకున్నారు. దొంగలించిన సొత్తును వనస్థలిపురం, హైదరాబాద్ కు చెందిన చిన్నారం జాట్ కు అమ్మాడని తెలుసుకొని అతని వద్ద నుంచి 7 తులాల

బంగారు అబరణాలు స్వాధీనం చేసుకున్నాట్లు వివరించారు.దాసరి మురళి కృష్ణ ఇదివరకే నేర చరిత్రను కలిగి పలు మార్లు దొంగతనాలు చేసి పలు కేసుల్లో జైల్ కి వెళ్ళడం జరిగిందని తెలిపారు.

నిందితుడి నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులు:-

1) బంగారం నక్లెస్=40 గ్రాములు,

2) బంగారు జత చెవి కమ్మలు=5 గ్రాములు,

3) బంగారు జత చెవి బుట్ట కమ్మలు=5 గ్రాములు

4) 4 బేబీ బంగారం రింగులు =4 గ్రాములు ,

5) నలుగు చిన్న బంగారు ఉంగరాలు-4 గ్రాములు,

6) ఒక బంగారు చైన్=8 గ్రాములు,

7) బంగారు చాకటి గుండ్లు =2 గ్రాములు ,

8) వివో మొబైల్ ఫోన్ A1:మురళి.

9)1500/- రూపాయల నగదు,

10)రెండు రోల్డ్ గోల్డ్ నెక్లెస్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# అవమానం భరించలేక వ్యక్తి ఆత్మహత్య..



తంగళ్ళపల్లి :అమృత్ తెలంగాణ: అవమానం భరించలేక ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన తంగళ్ళపల్లి మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన కడమంచి స్వామి (34) భార్య స్వరూప కులవృత్తి చేసుకుంటూ జీవిస్తున్నారు. స్వామి స్నేహితుడైన టేకు ప్రేమ్ కుమార్ అప్పుడప్పుడు స్వామితో కలిసి ఇంటికి వచ్చేవాడని, అదే మాదిరిగా తన భర్త స్వామి లేని సమయంలో ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి తనను బలాత్కారం చేయబోయాడని, భర్త ఇంటికి రావడంతో విషయం కాస్త తెలిపింది. వెంటనే స్వామి కుల పెద్దలను కలిసి పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టడంతో ప్రేమ్ కుమార్ స్వామిని అందరి ముందు అవమానకరంగా నానా బూతులు తిడుతూ"నీవు చావు పోరా"అని బెదిరించాడు. దీంతో స్వామి అవమానం భరించలేక మంగళవారం తెల్లవారుజామున ఉదయం 3 గంటల ప్రాంతంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య స్వరూప పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చాగంటి స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేశారు. స్వామి మృతికి కారణమైన ప్రేమ్ కుమార్ ను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఇన్చార్జి ఎస్ఐ వినీత రెడ్డి తెలిపారు.

# వైభవంగా భక్త మార్కండేయ ఉత్సవాలు

గాంధారి:అమృత్ తెలంగాణ: మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నారాయణ గిరి వద్ద వైభవంగా శివ భక్త మార్కండేయ ప్రతిష్టాపన ఉత్సవాలు రెండవ రోజు మంగళవారం కొనసాగించారు. సంఘ భవనం నుంచి మహిళ భక్తులు ఏకరూప దుస్తువులు ధరించి కలశాలను నెత్తిన బెట్టుకొని ఊరేగింపుగా మార్కండేయ ఆలయంలో చేరుకున్నారు. అనంతరం యాగ సంకల్పం, వేద మంత్ర పారాయణము లు శయ్య, ఫల, పుష్పం, ఫల, అది వాసములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం, భజన కార్యక్రమాలు చేపట్టారు. సంఘ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో వైశాఖ పూజలు


రామారెడ్డి : అమృత్ తెలంగాణ:మండలంలోని ఇసన్నపల్లి (రామారెడ్డి)లో వెలసిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం వైశాఖమాసాన్ని పురస్కరించుకొని మూడవ వారం కూరగాయలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ముక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, నాగరాజు, ఆలయ పూజారులు శ్రీనివాస్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# హమ్మయ్య ఆ హీరోయిన్ హిట్టు కొట్టిందోచ్..!



రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. అందాల భామ కెతిక శర్మ ఆకాష్ పూరీ చేసిన రొమాంటిక్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. అంతకుముందు డబ్ స్మాష్ వీడియోలతో సోషల్ మీడియాలో క్రేజీ ఫాలోయింగ్ ఏర్పరచుకున్న అమ్మడు తెలుగు ఆఫర్ అందుకోగానే సూపర్ అనిపించుకుంది. ఐతే రొమాంటిక్ సినిమాలో కెతిక గ్లామర్ షో మెప్పించినా సినిమా వర్క్ అవుట్ కాలేదు. ఇక ఆ తర్వాత అశ్వద్ధామ చేసినా అది తుస్సుమన్నది. హీరోయిన్ గా చేసిన సినిమాలు ఫ్లాప్ అయితే ఆ కథానాయికలకు అవకాశాలు రావడం కష్టం. కెతిక విషయంలో కూడా అదే జరిగింది. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్, సాయి ధరం తేజ్ చేసిన బ్రో సినిమాలో కూడా నటించింది కెతిక. అది కూడా అంతగా కెరీర్ కి హెల్ప్ అవ్వలేదు. ఐతే కెరీర్ డైలమాలో పడిన ఈ అమ్మడు శ్రీవిష్ణు సినిమా ఛాన్స్ అందుకుంది. సింగిల్ అంటూ వచ్చిన సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. సింగిల్ సినిమాలో కెతిక లుక్స్ కూడా చాలా బాగున్నాయి. అమ్మడు కాస్త స్లిమ్ గా మారినట్టుగా ఉంది. అవకాశాల కోసం తమని తాము మార్చుకునే హీరోయిన్స్ కి కచ్చితంగా టాలీవుడ్ లో మంచి ఎంకరేజ్ మెంట్ ఉంటుంది. రొమాంటిక్ సినిమాతోనే తెలుగు ఆడియన్స్ లో హాలిలిట్ ఇమేజ్ తెచ్చుకున్న కెతిక ఫైనల్ గా సింగిల్ తో సక్సెస్ రుచి చూసింది ఈ సింగిల్ ఇచ్చిన హిట్ జోష్ తో కెతిక ఇక మీదట ఇదే సక్సెస్ ఫాం కొనసాగిస్తుందేమో చూడాలి. సినిమా కథల విషయంలో హీరోయిన్స్ అందరు చేసే తప్పులనే చేస్తూ వచ్చింది కెతిక శర్మ. కేవలం రెండు డైలాగ్స్, 3 పాటల్లో కనిపించే సినిమాలు చేసినా లెక్క పెట్టుకోవడానికి తప్ప కెరీర్ కు ఎలాంటి ఉపయోగం ఉండదు. ఐతే ఇప్పుడిప్పుడే రియాలిటీని అర్థం చేసుకుంటున్న కెతిక ఇక మీదట కథల విషయంలో జాగ్రత్త పడే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. సింగిల్ హిట్ జోష్ లో ఉన్న కెతిక ఇదే ఊపులో మరో సినిమా అవకాశం అందుకుని అది కూడా సక్సెస్ కొడితే మాత్రం ఇక అమ్మడికి టాలీవుడ్ కెరీర్ కి ఇబ్బంది ఉండదని ఫిక్స్ అవ్వొచ్చు.

# నాగార్జున సెంచరీ గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్ లోనా!




కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. స్టోరీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వడంలేదు. ఇప్పటికే చాలా మంది దర్శకులు స్టోరీలు వినిపించారు. కానీ ఆవేవి కింగ్ ని మెప్పించలేకపోయాయి. నచ్చిన స్టోరీల విషయంలో సరైన డెవలెప్ మెంట్స్ కుదరడంతో ముందడుగు పడలేదు. ఈ నేపథ్యంలో తమిళ్ డైరెక్టర్ రా కార్తీక్ పేరు తెరపైకి వచ్చింది. ఇతడేమి స్టార్ డైరెక్టర్ కాదు. సక్సెస్ రికార్డులేవు. రెండు చోట్లా కూడా ఈ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే నాగ్ ఇప్పుడీ డైరెక్టర్ వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇటీవలే స్టోరీ వినిపించినట్లు ఇప్పటికే ప్రచారంలో ఉంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ తాజాగా ఇదొక మాఫియా బ్యాక్ డ్రాప్ లో డిఫరెంట్ జోనర్ కథ అని తెలిసింది. స్టోరీలో ఆ పాయింట్ కే నాగార్జున ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ప్రథమార్ధం పూర్తి స్టోరీని నేరేట్ చేసాడట. అది నాగ్ కి బాగా నచ్చింది. ప్రస్తుతం ద్వితియార్ధం కథ రెడీ అవుతుందని సమాచారం. ఇటీవలే స్టోరీకి సంబంధించి పనులు ఎంతవరకూ వచ్చాయని నాగార్జున స్వంయగా ఫోన్ చేసి వివరాలు ఆరా తీసారట. అందుకు కార్తీక్ మరో రెండు..మూడు నెలలు సమయం పట్టొచ్చాని చెప్పారట. దీంతో నాగ్ కూడా కావాల్సినంత సమయం తీసుకుని ద్వితి యార్థం బాగా ఉండేలా చూడమన్నారట. సెకెండ్ హాఫ్ నచ్చితే నాగ్ సెంచరీ కన్ఫమ్ అయినట్లే. ప్రస్తుతం నాగార్జున 'కూలీ','కుభేర' చిత్రాల్లో కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ రెండు సినిమా కథలు కూడా గ్యాంగ్ స్టర్ స్టోరీలే. దీంతో నాగ్ ఆ స్టోరీలకు బాగా కనెక్ట్ అయినట్లు కనిపిస్తుంది.

# నోరాతో పోటీపడలేక చేతులెత్తేసారు



ఇటీవల విడుదలైన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ లో ఎవరు ముచ్చటించినా నోరా లుక్స్ గురించి , అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. బాహుబలి మనోహరిగా నోరా ఫతేహికి ఉన్న గుర్తింపు అంతా ఇంతా కాదు. యూత్ లో నోరాను ఆరాధించి, ప్రేమించే వీరాభిమానులు న్నారు. అందుకే బాలీవుడ్ లో ఎంత పోటీ ఉన్నా, కెరీర్ పరంగా క్షణం తీరిక లేకుండా ఏల్తోంది. తనదైన అందం ఆకర్షణ, అద్భుతమైన డ్యాన్సింగ్ నైపుణ్యంతో నోరా ఫతేహి ఈ డికేడ్ లో గుబులు పుట్టిస్తోంది. ఇటీవల విడుదలైన నెట్‌ఫ్లిక్స్ అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. ముఖ్యంగా నోరా బంగారు రంగు బికినీలో గుబులు రేపిన తీరు గురించి చర్చిస్తున్నారు. ఇందులో భూమి పెడ్నేకర్ లాంటి భామ రసవత్తరమైన సన్నివేశాల్లో కనిపించినా కానీ, నోరాషో స్టాపర్ గా నిలిచింది. ఇక ఇందులో ఇషాన్ ఖట్టర్ , భూమి పెడ్నేకర్ ప్రధాన పాత్రల్లో నటించగా, నోరా పరిమిత సమయం మాత్రమే కనిపిస్తుంది. జీనత్ అమన్, సాక్షి తన్వర్, విహాన్ సమత్, మిలింద్ సోమన్, చంకీ పాండే వంటి ప్రతిభావంతులైన తారలు ఈ సిరీస్ లో నటించారు. కానీ ఇది చెత్త కథ, కథనాలతో విసిగించిందని రివ్యూవర్లు పేర్కొన్నారు. ఈ సిరీస్ కి ప్రధాన ఆకర్షణ ఏది? అంటే నోరా ఫతేహి అందచందాలు, బికినీ యాక్ట్ అని చెబుతున్నారు. నోరా ఫోటోలు వీడియోలు కూడా అంతర్జాలంలో వైరల్ అవుతున్నయి. నోరా ది రాయల్స్ లో ప్రిన్సెస్ ఆయేషా అనే పాత్రలో నటించింది. ఇషాన్ ఖత్తర్ మాజీ ప్రేయసిగా స్టీమీ సన్నివేశాల్లో జీవించింది.



మేఘా హాట్ ఇన్ శారీ

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com